



# పరిహారం

## నటరాజ్ ముక్కామల

బలాబలాలు తేల్చుకోవాలనుకునే రాజకీయ ప్రత్యర్థుల్లాగా ఎండా, వానా రెండూ హోరా హోరీగా పోటీపడుతున్నాయా ఉదయం.

చిన్న పిల్లలైతే. ఎండా వానా పెళ్ళంటూ సంబర పడిపోతారు.

జీవితాన్ని అర్థం చేసుకున్న వాళ్ళకు మాత్రం అది పోరాటంగానే కనిపిస్తుంది. కామెర్ల కళ్ళకు ప్రపంచమంతా పచ్చగానే కనిపిస్తుందన్నది నిజమైతే, క్షణం తీరిక లేకుండా జీవితంతో పోరాడే బతుక్కి ప్రకృతంతా ఒక సమర రంగంగానే కనిపిస్తుందన్నదీ నిజం,

వాస్తవికతకు ఇంకా దగ్గరగా చేరుకో గలిగితే...

మనసో యుద్ధరంగమైతే, హృదయాన్ని గాయ పరిచే ఆలోచనలే శత్రువులు. బందీ అయిన కోరికల ఇష్టాయిష్టాల ప్రమేయం లేకుండానే బలమైన నిర్ణయాలు విజేతల మంటూ స్వైర విహారం చేస్తూ అంతరాత్మను ఆక్రమించుకుంటాయి.

పెళ్ళి చేసుకో కూడదను నిర్ణయానికి సుచిత్ర అంతరాత్మ లొంగి పోయింది.

ఉద్యోగం పురుష లక్షణమే కాదు. సుచిత్ర లాంటి వాళ్ళకు అవసరంకూడాను. ఆ ఉద్యోగం తల్లికీ, ఆమెకూ తిండీ బట్టా లోటు లేకుండా చూసు కుంటూంది. ఆ రెండూ జీవితానికి ముఖ్యావసరాలే అయినా, అవసరాలన్నీ అంతటితో తీరి పోయినట్లు కాదని కూతురికన్నా తనకు బాగా తెలుసునన్న కుంటుంది తల్లి.

ఎదిగిన ఆడపిల్ల పెళ్ళి జరగటం అన్నిటికన్నా ముఖ్యావసరం ఆమెకు.

ఆ అవసరం అంత ప్రాణం మీదకు ముంచు కొచ్చింది కాదనీ, అది అసలు అవసరమే కాదని సుచిత్ర అభిప్రాయం.

ఈ రెండు అభిప్రాయాల మధ్యా పోరాటం, రెండు తరాల మధ్య...

మారుతున్న వ్యవస్థల మధ్య...
విభిన్న సాంఘిక పరిస్థితుల మధ్య...
పొలిక లేని ఆలోచనా విధానాల మధ్య.
విరామం లేని పోరాటం.
రాలిపోతున్న పండుకీ వికసిస్తున్న పువ్వుకీ అంతులేని సంఘర్షణ!

మారుతున్న మనస్తత్వాలకు అనుగుణంగానే రోజులా కాలవాహినిలో కొట్టుకు పోతున్నాయి.

ఆ రోజు ఆఫీసుకు సెలవు! వర్షం మొస్తుందని మునిసిపాలిటీ బడి మూసేసి నట్లు కాదు. మవుంట్ బాటన్ మరణానికి సంతాపం.

ఆయన భారతదేశం వదిలి వెళ్ళిన ఐదేళ్ళకి పుట్టింది సుమిత్ర. ఒంటరిగాకాదు. సుమిత్ర వెంట కొన్ని నిమిషాలు ముందుగా ఈ భూమిమీద పడటం పిల్ల ఇద్దర్లోకీ సుమిత్రే పెద్దది. అందుకే తం తండ్రి పోయిం తరవాత ఆ ఇంటి భారాన్ని తన నెత్తి నేసుకుంది.

"ఎలాగైనా నువ్వు పెద్దదానివే తల్లీ. ముందు నీ పెళ్ళి కావాలి" అంటూ తల్లి ఎంత మొర పెట్టు కున్నా వినకుండా, చెల్లెలు పెళ్ళి చేసుకుంటా నన్నది కాబట్టి సుమిత్రను కోరుకున్న మగాడితోటే ఆమె




అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.

లిరిల్
తాజాదనపు సబ్బు · నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

లింటాస్

హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఇష్టానుసారం ఆ పెళ్ళి జరిపించింది.

ఆ క్షణం నుంచీ సుచిత్రకు మనశ్శాంతి కరువైంది.

తనకు కాకుండా చెల్లెలి పెళ్ళి అయినందుకు కాదు బాధ.

"నీ పెళ్ళెప్పుడు? ఆ మగాడు ముళ్ళెప్పుడు పడతాయో" నంటూ అనుక్షణం కంట తడి పెట్టే తల్లి పోరు భరించరానిదిగా మారింది.

'కన్నీళ్ళతో ప్రపంచాన్నే జయించాలనుకుంటారీ ఆడవాళ్ళు!' తనూ ఆడదే నన్న విషయాన్ని ఎలా విస్మరిస్తుందో? అయినా విసుక్కుంటుంది సుచిత్ర.

విసుగుతైనా ఓపిక అనేది నశించటం సహజం కాబట్టి ఆఫీసులోనే పని కల్పించుకుని వీలైనంత ఎక్కువ కాలం అక్కడే గడపాలనుకుంటుంది.

తల్లి ఊరుకోదు.

"ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువై తొందరగా తెములటం లేదు."

"ఏమైనా తల్లీ! ఇంటికి ఇలా ఆలస్యంగా వస్తూంటే ఇరుగు పొరుగు వాళ్ళు చూస్తే ఏమనుకుంటారో అని నా బాధ! పెళ్ళి కావలసిన దానివి."

'నువ్వుకూడా సూర్యారావులా మాట్లాడుతున్నావమ్మా! అయినా వీళ్ళూ వాళ్ళూ ఏదో అనుకుంటారన్న భయమేనా? నువ్వూ వాళ్ళలో ఒక దాని వవుతున్నావా?' తల్లిని సూటిగా అడిగేయాలనిపిస్తుంది కానీ అలా మాట్లాడితే ముఖ్యంగా సూర్యారావు గురించి వింటే తల్లి హృదయం ముక్కలై పోతుంది. మాటలు గొంతు నుండి బయటకు రానివ్వకుండా భయం అడ్డు పడుతుంది.

'ఆడపిల్ల ఆలస్యంగా ఇంటికి చేరితే ఎవరితోనో అడ్డమైన తిరుగుళ్ళూ తిరుగుతూన్నట్లు! మగాడు ఆఫీసు ఎగ్గొట్టి పరాయి ఆడపిల్లల్ని వెంటేసుకుని వూరేగుతూ అర్ధరాత్రి వరకూ ఇంటి ముఖం చూడక పోయినా. పాపం, సంసారం కోసం తాపత్రయ పడుతున్నాడు కష్టజీవి!' సుచిత్ర ఒళ్ళు మండి పోతుంది. ఆ మాట్లాడే వాళ్ళ నోరు మూయించా లన్న ఆవేశం కలుగుతుంది.

"అందుకే పెళ్ళి చేసుకోవే!"

'అప్పుడు నీ గతేం కానమ్మా? అయినా పెళ్ళి పెళ్ళంటూ ప్రపంచంలో ఆడదాని బాధలన్నీ ఆ పెళ్ళనే పరమౌషధంతో నివారణ అయిపోతాయన్నట్లు మాట్లాడతా రెందుకు వీరంతా?"

సుమిత్ర పెళ్ళి చేసుకుని ఎంత సుఖ పడుతోందో చెపితే? కానీ తన రక్తం పంచుకు పుట్టిన కూతురు అనుభవిస్తున్న నరకాన్ని ఆ మాతృ హృదయం వినటానికైనా భరించ లేదు. అందునా చెల్లెలు రాసే ఉత్తరాలను ఆఫీసులోనే చదువుకుని చింపే స్తుంది సుచిత్ర. ఆ ఉత్తరాలు రాల్చే ప్రతి కన్నీటి బిందువునూ తనలోనే నింపుకుంటుంది.

". . . అనుమానానికి మారు పేరే సూర్యారావు గారు!

ఆయన అడిగినప్పుడు పెళ్ళి చేసుకుంటా నని ధైర్యంగా చెప్పి, పెళ్ళికి ముందు బలవంతం చేస్తే రెండు సార్లు సినిమాకు, మరోసారి పార్కుకూ వెళ్ళాను కాబట్టే అలా తిరగటం నాకు అలవాటేనని ఆయన తీర్మానం.

కాసేపు సరదాగా నవ్వుకుందామని ఒక జోక్ చెప్పానో రోజున.

భర్త ఆఫీసు నుండి వస్తూ ఒక అం డజను సినిమా పాటల రికార్డులూ పట్టుకొచ్చి భార్య ముందు పెడుతూ, 'హిట్‌సాంగ్స్. డిస్కౌంట్‌లో చౌకగా వస్తున్నాయని కొనుక్కొచ్చా,' నంటూ గర్వంగా చెప్పాడు. భార్య అయోమయంగా ముఖం పెట్టి, 'ఒక గ్రామఫోనూ పాడూ లేకుండా ఈ రికార్డులేం చేసుకోవాలండీ?' అని అడిగితే' ఫెస్టివల్ ఎడ్వాన్స్ తీసుకుని గ్రామఫోనూ కొనబోతున్నానని తను చెప్పబోతూంటే వినే ఓపిక లేని భార్య మీద విసుక్కుంటూ, 'నువ్వంత డబ్బు తగలేసి ఆ 'బ్రా'లు కొంటూంటే నేమైనా అంటున్నానా?' అన్నాట్ట భర్త.

'ఎందు చెప్పావీ చచ్చు జోకు? ఇలాగే ఆడవాళ్ళ అందం మీద, అవయవాల మీద వెధవ సెక్స్ జోక్స్ విసురుతూ వాళ్ళను నెమ్మదిగా వశం చేసు కుంటారు రాస్కెల్స్!' అంటూ అప్పటికి విసుక్కుని ఆ మరునాటి నుంచీ ఎంతో అనుమానంతో నన్నో అపరాధినిలా చూస్తున్నారు.

---

## విమర్శ

పేరు ప్రతిష్ఠలు సంపాదించే వాడు 'విమర్శ'కు భయపడినట్టు కనిపించ కూడదు. అలా భయపడితే ప్రతిభ చచ్చి పోతుంది

— సిన్సి

---

నిజానికి నేనా జోక్‌ను కాలేజీలో మన క్లాస్ అమ్మాయెవరో ఎప్పుడో చెప్పగా విని, భర్మం జాలక ఆ రోజు జ్ఞాపక మొచ్చి చెప్పాను. అలాని చెప్పినా ఆయన నమ్మరు. జోక్ ఇంత ట్రాజిక్‌గా మారుతుందని వూహించ లేదు.

రదీ తట్టుకోలేక రెండు మూడు బస్సుల్ని పోనిచ్చి తరవాతి దాంట్లో ఏ అరగంటో ఆలస్యంగా ఇల్లు చేరాల్సొచ్చినప్పుడు.

'మధ్యాహ్నం ఆఫీ సెగ్గొట్టి ఎవరితో మ్యాట్నీ సినిమా చూసొస్తున్నావ్?'

'సరసా లాడ్డానికి ఏ పార్కులో చెట్ల పొదలు మంచి దట్టంగా ఉన్నాయ్?' అనే శూలాలు హృదయం ఎంత లోతుగా గుచ్చుకోబోతున్నాయో తలుచుకుంటే ఆ నరకంలోకి అడుగు పెట్టడానికి వణికి పోతాను.

'అందమైన భార్య శాపమట! శత్రువట!

కావాలని చేసుకున్న పెళ్ళాం మీది ప్రేమ, అందం మీది మోజూ ఎంతసుంది భర్తల్లో ఇంత తొందర్లో రూపు రేఖలు లేకుండా మాసి పోతాయో?

ఒక్క సంవత్సరానికే జీవితం ఇంత భరించ రానిదిగా మారితే?

ఆ ఉత్తరాలు చదివేటప్పుడు సూర్యారావు ఎదురుగా ఉంటే...

'ఈ పాటికి జైలు వైశాల్యాన్ని కొలుస్తూండే దాన్ని!' అనుకుంది సుచిత్ర కసిగా.

ఎండా వానల పోరాటంలో వర్షం ఓడిపోతూంది.

సుచిత్ర మాత్రం తన ఆలోచనా తరంగాలలో మునుగుతూ తేలుతూ తీరానికి మాత్రం చేరుకో లేకపోతూంది.

"ఏమమ్మా! ఈ వేళ ఆఫీసుకు వెళ్ళటం లేదా?" కూతురు ఇలా కాలాన్ని మరిచేపోయి పడక్కుర్చీలో కునుకు తీస్తూన్నట్లుగా అనిపిస్తే వంటింట్లో నుంచే అరుస్తూన్నట్లుగా అడిగింది తల్లి.

"ఈ వేళ ఆఫీసుకు సెలవు!"

"ఏమిటైనా పండుగా?" కూతురు తన కేదో అబద్ధం చెబుతూన్నట్టు అనిపించి కాకపోయినా సెలవు ఎందుకో తెలుసుకుందామని ముందు గదిలోకి వచ్చిం దావిడ.

"పండుగా కాదు. పాడూ కాదు. మవుంట్‌బాటని ఇంగ్లీషాయన చనిపోయాడు". భారత దేశపు చరిత్ర గురించి లెక్చర్ ఇస్తే తల్లికి అర్థం కాదనుకుంటూ పొడిగా జవాబిచ్చింది సుచిత్ర.

"మవుంట్‌బాట్టనంటే మన దేశాన్ని ఏలినాయన కదూ— పాపం పోయాడా? చాలా మంచి వాడని మీ నాన్న చెబుతూండేవారు! " ఆ పోయినాయన పోయిన తన భర్తకు దగ్గరి వాడయినట్టు తనూ విషాదంగా సంతాపం వెలిబుచ్చిందావిడ.

తల్లి లోకజ్ఞానం గురించిన తన అంచనా తప్పని ఒప్పుకోకుండా ఉండలేక పోయింది సుచిత్ర.

గాంధీనే మరిచిపోయిన దేశంలో ఆ తల్లి లాంటి వాళ్ళు ఇంపబట్టే స్వాతంత్ర్యం ఇంకా బతికుంది గత్తె మీద. స్వరాజ్యం వచ్చాక ఒరిగిందేముందని ప్రశ్నించుకోవటం, జవాబు వెతుక్కుంటూ కాలం వృథా చేయటం మాత్రం అప్రస్తుతం.

"కనీసం ఈ రోజైనా ఆ కొల్లిపర వాళ్ళకు ఇన్నోసారి చూసి వెళ్ళటానికి రమ్మనమని నా తరఫున ఒక ఉత్తరం రాసి పడేయవే తల్లీ!" అందామె కూతుర్ని బతిమాలుతున్నట్లుగా.

ఇహ మొదలయింది! అన్న ఆలోచన విసుగు కలిగిస్తూంటే."చూడమ్మా! నేను సుఖంగావుండాలని నీకుఉందా లేదా?" తల్లిని సూటిగా అడిగేసిందీసారి సుచిత్ర.

"అయ్యో! అవేం మాటలే తల్లీ? నీకు పెళ్ళయి పిల్లా పాపలతో హాయిగా కాపరం చేస్తూంటే చూసి సంతోషించటం కన్నా నా కింకేం కావాల పిచ్చిదానా?" కూతురి మాటలకు నొచ్చుకుంటూ కన్నీళ్ళు కార్చినంత పని చేసిం దా తల్లి పాపం.

'పెళ్ళి... పెళ్ళి...

ఆడపిల్లకూ హృదయంతోబాటు కోరికలు, ఇష్టా యిష్టాలు ఉంటాయన్న నైతిక సూత్రాల్నే విస్మరించి ఎవరో ఒక మగాడి అమానుషత్వంతో ఆ అమాయకురాలి జీవితాన్ని బంధించటమే పెళ్ళని తెలుసు కానీ, రెండు హృదయాలను పెనవేసేందుకు ప్రయత్నించటం చేత కాదు. మతం, కులం, పెళ్ళాన్ని పోషించ గలిగేందుకు ఇన్ని జీతంరాళ్ళు సంపాదన. ఇవి సరిపోతే చాలు, ఆ ప్రబుద్ధుడు ఒక ఆడపిల్ల మెళ్ళో ఉరితాడు బిగించటానికి అర్హుడు!'

సుచిత్రకు రాను రాను పెళ్ళంటే విరక్తి పెరిగి పోతూంది. సుమిత్ర అనుభవిస్తున్న 'వైవాహిక

సుఖం' ఎంత మధురంగా ఉందో తెలిసి నప్పటి నుంచీ, 'ప్రపంచంలోని మగాళ్ళందరూ భార్యలను హింసించేందుకు సృష్టించబడ్డ భర్తలు.' అన్న అభిప్రాయంతో, పెళ్ళి మాటెత్తితే ఆజ్యంతోడైన అగ్నిలా మండిపడుతూంది. 'మగాధాభిప్రాయాలలో పుట్టి. పెరిగి, ఆ బూజు పట్టిన ఆలోచనల తోనే కాలాన్ని నెట్టుకొస్తూన్న అమ్మకు తన భావాల నెలా వెల్లడి చేయాలి?' అన్న ప్రశ్నకు మాత్రం జవాబు వెతుక్కోలేక పోతూంది సుచిత్ర.

"అమ్మా! నా పెళ్ళికి తొందర లేదు. నువ్వు దీని గురించే రాత్రింబవళ్ళూ ఆలోచిస్తూ నీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోకు!" అంటూ తన అభిప్రాయం మారదన్నట్లుగా నిక్కచ్చిగా చెప్పేసింది తల్లికి.

"తొందర్లేదు, తొందర్లేదంటూ ఇలా జీవితాంతం పెళ్ళీ పెటాకులూ లేకుండా పడుంటావా అవ్వ! చూసేవాళ్ళు ఏమనుకుంటారు?" కోపం, బాధ రెంటినీ మిళితం చేసిన స్వరంతో తన అసంతృప్తిని వెల్లడించింది తల్లి.

'చూసేవాళ్ళ బాధను భరించలేదు! కన్న బిడ్డల దుఃఖాన్ని మాత్రం పదిలంగా కడుపులో



## డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్

## పట్టులా మృదువైన, నల్లటి, పొడుగుపాటి శిరోజాల సంప్రదాయిక శోభ

దట్టంగా. పొడుగ్గా. నల్లగా నిగనిగలాడే జుట్టు స్త్రీకి అందాన్ని యినుమడిస్తుంది అన్న సామెతను డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రుజువుపరుస్తోంది డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రాసుకున్నప్పుడు అది మీ జుట్టు కుదుళ్లలో ఇంకి. మీ జుట్టుకు శక్తినిస్తుంది. ఈ నూనె బాగా మర్దన చేసినట్టయితే ఉపశమనంగా వుంటి. మెదడుకు చల్లదనం కలిగిస్తుంది జుట్టు నిగనిగలాడుతు ఎంతో అందంగా వుంటుంది. రోజంతా




సువాసనతో. రేగిపోకుండా వుంటుంది.
దీని కారణంగానే. తమ శిరోజాల సౌందర్యం పట్ల శ్రద్ధవహించే మహిళలు డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ నే ఎక్కువగా కోరుకోట్లూలో ఆశ్చర్యం లేదు.

చక్కటి సువాసన

డాబర్ — ఇంచుమించు నూరేండ్లుగా మీ ఆరోగ్యం, అందాల పట్ల శ్రద్ధవహిస్తున్న సంస్థ.

చూసుకోగలదు !'. తల్లికి అర్థమయ్యేలా చెప్పేందుకు తన భావాలను ఏ భాషలోకి అనువదించాలో అర్థంకావటం లేదు సువిత్రకు.

"సరే! నాకు ఆఫీసులో పనుంది. వెళ్ళొస్తాను!" ఇంట్లో కూర్చుంటే ఆవిడ తనను ఇలాగే వేధిస్తుందనుకుంటూ కుర్చీలోనుంచి లేచింది సువిత్ర. ఇంటినుండి బైటపడితే తప్ప ప్రాణానికి స్వస్థత చేకూరదన్నది అనుభవం.

"పోనీలే తల్లీ. ఇంట్లో నా ఈ పోరు పడలేకనే కదా సెలవురోజున కూడా ఆఫీసుకు వెళ్తానంటున్నావు! నీ పెళ్ళి గురించి నేను ఇంకేం మాట్లాడను. సరేనా ? అయినా నా తెలివి తక్కువ తనం కానీ నువ్వింకా చిన్నపిల్లవా చెప్పిందల్లా వినేందుకు ? కానీ, నువ్వు ఎంత ఎదిగినా నా బాధను అర్థం చేసుకోలేని పసిదానివే!" చెమర్చిన కళ్ళను చీరె కొంగుతో తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయిందా తల్లి.

'తను ఎందుకిలా ఇంటిపట్టున ఉండకుండా ఎక్కువ సమయం ఆఫీసులోనే గడిపేస్తుందోనన్న విషయం అమ్మ గ్రహించిందా?' సువిత్ర ఆశ్చర్యపోయింది. అమ్మ మనసు నొప్పిస్తున్నందుకు బాధపడింది కాసేపు.

ఆమె వెనకే వంటింట్లోకెళ్ళి గడపమీద కూర్చుంటూ— "అమ్మా" అని పిలిచింది సువిత్ర.

ఆ పిలుపుకు తల్లి హృదయం ఆనందంతో పొంగిపోయింది.

"ఏమిటే ?" తన పని చూసుకుంటూ అందామె.

"నిన్ను బాధపెట్టాలని కాదమ్మా నా ఉద్దేశ్యం!"

'నువ్వు చెప్పదల్చుకున్న దేమిటో చెప్పు' అన్నట్టు మౌనంగా వింటూంది తల్లి.

"నన్ను అర్థం చేసుకోగలడన్న నమ్మకం కలిగించే —సరైన వ్యక్తితో నేను తప్పకుండా పెళ్ళికి ఒప్పుకుంటానమ్మా." తల్లి తన అభిప్రాయంతో ఎంత వరకూ ఏకీభవిస్తుందో తెలుసుకుందామన్న ప్రయత్నం.

"అంటే ప్రేమించి కానీ పెళ్ళి చేసుకోనన్న మాట." కూతురికేసి చూసిందామె.

కనీసం కొన్నాళ్ళపాటైనా ఆమె తన పెళ్ళిమాట ఎత్తకుండా ఉండాలన్న ఉద్దేశంతో... అనాలోచితంగా కాబోయినా ఆమె అభిప్రాయం తెలుసుకోవాలన్న ఉత్సుకతతో అలా మాట్లాడిన సువిత్రకు తల్లి ప్రశ్నలాంటి ఆ 'స్టేట్‌మెంట్'ను అర్థం చేసుకోటానికి కొంత వ్యవధి కావలిసొచ్చింది. తనసలు ప్రేమగురించి కానీ...ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని గానీ ఏనాడూ ఆలోచించలేదు. అందుకే తల్లికి వెంటనే జవాబు చెప్పలేకపోయింది.

'ప్రేమించినవాడు మాత్రం పెళ్ళయ్యాక రాక్షసుడుగా మారడా?'

"ఈ ప్రేమా గీమాంటే నాకు అసలే గిట్టదని నీకు తెలుసు !" అంటూన్న సువిత్రను పూర్తిగా మాట్లాడ నివ్వకుండానే.

"అందుకే పెద్దవాళ్ళు నిర్ణయించే సంబంధానికి ఒప్పుకోమంటున్నాను— ఏ నాటికైనా పెళ్ళంటూ చేసుకుని కాపురం చెయ్యక తప్పదు కదా" అంటూ మళ్ళీ కూతురికి నచ్చచెప్పటం మొదలు పెట్టిందావిడ.

'ఖర్మ ! మళ్ళీ మొదటికే !'... మనసులోనే విసుక్కుంది సువిత్ర.

మౌనంగా కూర్చున్న కూతుర్ని చూస్తూ ఆశలు పెంచుకుంటూంది తల్లి.

"అమ్మగారూ !" బైటనుంచి కేక వినిపించింది.

"ఎవరు ?..." వాకిట్లోకి వెళ్ళింది సువిత్ర.

ఆఫీసు ప్యూన్ చేతిలో ఫైల్స్ పట్టుకొని నిల్చొన్నాడు.

"నువ్వా చంద్రం— ఏమిటి విశేషం?"

"ఇవి అర్జెంటట, ఏవోగారు మీకు ఇచ్చి రమ్మన్నారు" అంటూ ఫైళ్ళను ఇస్తూ జేబులో నుంచి ఓ కవర్ బైటకు తీసి, "పోస్ట్‌మాన్ ఆఫీస్‌లో పడేసెళ్ళాడు. ఎట్లాగూ ఇంటికొస్తున్నాను కదాని తీసుకొచ్చాను" అంటూ దాన్నికూడా సువిత్రకు అందించాడు చంద్రం.

అది సుమిత్ర ఉత్తరం అని ఆమెకు తెలుసు.

"కాఫీ తాగెళ్ళు చంద్రం ! వర్షంలో తడిసి వస్తున్నావు....కాస్త వెచ్చగా ఉంటుంది" అంటూ తల్లిని కేకేసింది సువిత్ర.

"వద్దమ్మగారూ ! మధ్య దార్లో వర్షం పెద్దదైతే హోటల్లో దూరే వస్తున్నాను...వెళ్తొస్తా." చంద్రం నమస్కరించి వెళ్ళిపోయాడు.

"ఎవరే?" అంటూ ముందు గదిలోకి వచ్చింది తల్లి.

---

## ప్రమాదం

సగం నిజం అబద్ధంతో సమానం. నిజానికి అబద్ధం రంగు పులిమే వాడు అబద్ధాలు చెప్పేవా రందరికన్నా ప్రమాదం.

— మాగూస్

---

"చంద్రం వచ్చెళ్ళాడు. అర్జెంట్ ఫైళ్ళేవో తీసుకొచ్చాడు" అంతకన్నా ఇంకేమీ లేదన్నట్టు అంది సువిత్ర, అప్పటికే సుమిత్ర ఉత్తరాన్ని ఫైళ్ళ మధ్యలో దూర్చేస్తూ.

ఉత్తరం చూస్తే ఆవిడ తెలుసుకుంటుంది. కూతురు ఏం రాసిందో చదవమని అడుగుతుంది.

సుమిత్ర ఏం రాస్తుందో...ఆమె 'రాత' ఎలా ఉందో తల్లికి తెలియనివ్వకూడదు.

"సరే. వంటైంది...వడ్డించమంటావా?

"అప్పుడే ఆకలిగా లేదమ్మా. ఈ ఫైళ్ళ పని పూర్తి చేసి తింటాలే. నువ్వు తినేసెయ్. అక్కడే కుర్చీలో కూర్చొని ఓ ఫైల్ తిరగేయటం మొదలు పెట్టింది సువిత్ర.

తల్లి లోపలికి వెళ్ళాక సుమిత్ర ఉత్తరాన్ని బైటకు తీసింది.

ఆ ఉత్తరం తన ప్రియమైన చెల్లెలి బాధామయ జీవితంగురించినది!

సూర్యారావు అమానుషత్వానికి బలవుతున్న సుమిత్ర ఆర్తనాదం!

"...ఓ రాయిని కడిగి, బొట్టుపెట్టి ముట్టా నాలుగు పూలు చల్లితే..ఆ రాయే ఎందరి దృష్టిలోనో దేవుడిగా మారగలదు కానీ, ఓ పాంటూ షర్ట్లూ తొడిగి, పౌడర్లూ అత్తర్లూ పూసినంత మాత్రాన మగాడు హృదయమున్న భర్త కాలేడు!

సువిత్ర చదవలేకపోతూంది

"దేవుడనేవాడికి హృదయమంటూ వుంటే ఇలాంటి జీవితాని సృష్టించినందుకు గుండె బద్దలై మరణిస్తాడు "

అతి కష్టంమీద చదవ గలుగుతూన్న ఒక్కొక్క మాటా ఒక్కొక్క బాణంలా ఆమె హృదయాన్ని తొలుస్తూంది

"...'మా సువిత్ర పెళ్ళీ గిళ్ళీ లేకుండానే గుట్టుచప్పుడు కాకుండా అవసరాలన్నీ తీర్చుకుంటూన్నట్టుందే . ఎవడో గాని అదృష్టవంతుడు. లేపోతే యవ్వనం రగిల్చే వెచ్చని కోర్కెలను చన్నీళ్ళ స్నానంతో ఆర్పుకుంటూ సన్యాసినిగా బ్రతుకుతూందని నమ్మమంటావా? తనలా బ్రతుకుదామనుకున్నా ఆవిడ అందం, ఆకర్షణా అందుకు ఒప్పుకోవద్దూ? మనిషి ఒద్దనుకున్నా వయసు ఊరుకుంటుందా?. పెళ్ళి అవసరం లేదు కాబట్టే తను చేసుకోకుండా నీ దరిద్రపు మొహాన్ని నాకు అంటగట్టింది. దాని అలవాట్లే..పెళ్ళయినా... నీకూ అబ్బాయి '...."

కాగితం బదులు, సువిత్ర చేతిలో ఇనుప ముక్క వుండి వుండినా అది వుండలా నలిగుండేది .

"...తను తల్లిని కాబోతున్నానని భార్య చెప్తే, 'అదెవరి పాపమో?' అనే భర్తతో ఎన్నాళ్ళు ఆ భార్య ఆ నరకంలో బ్రతకగలదో చెప్పగలవా సువీ ?

రాక్షసుణ్ణి సృష్టించి, మతిమరుపుతో ఆ ప్రాణానికి మనిషి రూపాన్ని ఇచ్చిన ఆ సృష్టికర్త ఎంత తప్పు చేశాడో తెలుసుకుని గుండెలవిసి పోయేలా ఎంత విలపిస్తున్నాడో పాపం ...."

సుమిత్ర ఆ రాక్షసుడితో ఏడాదిపాటు ఎలా కలిసి బ్రతికిందో ఊహించుకుంటే ఒళ్ళు జలదరిస్తూంది సువిత్రకు.

"...ఆయన్ని 'భర్త' అంటూ ఆ మాటకున్న విలువను మన్ను చేయలేను."

ఈ చెరసాలనుంచి ఎప్పుడు...ఎలా విముక్తి కలుగుతుందాని లెక్కలేనన్ని కళ్ళతో ఎదురు చూస్తున్నాను ఒక్క ఆడదానికి ఇన్ని కన్నీళ్ళు కార్చే శక్తుందని ఊహించి వుంటే ఇన్ని నదుల్నీ, సముద్రాల్నీ సృష్టించి వుండేవాడు కాదు దేవుడు .

మనిద్దరం ఒకే తల్లి కడుపున,ఒకే సమయంలో పుట్టినా, ఇద్దరి మధ్యాకల 'కొన్ని నిముషాల తేడా'లో మన జీవితాలు ఎంత భిన్నంగా చిత్రించబడ్డాయో చూశావా సువీ ?

నీ ధైర్యం నాకు లేదు.

సమాజాన్ని ఎదురించే శక్తి లేదు.

ఆత్మహత్యన్న ఆలోచనకు పిరికితనం సంకెళ్ళు వేస్తూంది.

అమ్మ ఇదంతా వింటే భరించలేదు. ఈ ప్రపంచంలో నీకన్నా నాకు ఆప్తులెవరున్నారు సువీ? నువ్వేలా చెయ్యమంటే అలా చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

నేను బ్రతకటానికి నీ అండదండలు కావాలి."

'నో ;...అలా జరగటానికి వీల్లేదు ;..' ఉత్తరం చదవటం పూర్తిచేసిన సుచిత్ర అంతరాత్మ భూగోళం దద్దరిల్లేటట్లు అరిచింది.

"అమ్మాయ్! ఇంకా ఆకలి కావటంలేదూ?"

తల్లి వస్తూన్న అలికిడి విన్న సుచిత్ర ఉత్తరాన్ని షెల్ఫ్లో దూర్చేసింది.

తల ఎత్తి తల్లివంక చూసింది సుచిత్ర.

తననుతాను నమ్మలేనంత ఆశ్చర్యంతో కూతురి వంక చూస్తూంది తల్లి.

సుచిత్ర పాలరాతి చెక్కిళ్ళమీదుగా నాజూకుగా జాలువారుతూన్నాయి కన్నీళ్ళు.

కూతురు కంట తడిపెట్టడం అంతవరకూ ఎరగని తల్లి భయంతో ఒణుకుతూ, "ఏమైంది తల్లీ?..." అంటూ చీరకొంగుతో ఆ కన్నీళ్ళను ప్రేమగా తుడిచింది.

ఎంత ప్రయత్నించినా నోరు మెదపలేక పోతూంది సుచిత్ర.

"నాకు చెప్పకూడని విషయమామ్మా?..."








పంటినొప్పివల్ల కలిగేది కేవలం బాధ మాత్రమే కాదు. దంతక్షయానికి అది సంకేతం కూడా. అశ్రద్ధ చేస్తే దంతక్షయం మరింతగా జరిగి పిప్పి పళ్ళు అయిపోతాయి




నోటిలో ఊరే ఆమ్లాలు వల్లరోజ్ తొమ్ముకుపోయి దంతక్షయాన్ని కలిగించకుండా మామూలు టూత్ పేస్టులు ఆపలేవు.




సిగ్నల్ 2లో అత్యంత ప్రభావంగల ఫ్లోరైడ్ ఫార్ములా ఉంది. అది నోటిలోని ఆమ్లాలు వల్లరోజ్ తొమ్ముకుపోయి దంతక్షయం కలిగించకుండా అరికడుతుంది.

**పిప్పి పళ్లను నిరోధించే టూత్ పేస్ట్**

పరిస్థితి విషమించక ముందే మీ కుటుంబంలో వారంతా వాడండి సిగ్నల్ 2 —దంతక్షయాన్ని నిరోధించడంలో నిరూపించబడిన టూత్ పేస్ట్. దీనిలోని ప్రత్యేకమైన ఫ్లోరైడ్ ఫార్ములా పళ్లతో కలిసి వాటిని గట్టిపరుస్తుంది, పళ్లకు హాని కలిగించే నోటి ఆమ్లాలను నిరోధించేందుకు మరింత శక్తి నిస్తుంది—పిప్పి పళ్ళు కాకుండా కాపాడుతుంది. దంతక్షయాన్ని అరికట్టడంలో దీనికి మించిన టూత్ పేస్ట్ లేదు. మేం చెప్పిందే మీరు నమ్మక్కర్లేదు. మీ దంత వైద్యుని కూడా అడగండి.

**సిగ్నల్ 2 ఫ్లోరైడ్తో** కుటుంబంలో వారికి పిప్పి పళ్లు రాకుండా నిరోధిస్తుంది.



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్—SGL 1-203 TL

మాట్లాడటానికి ప్రయత్నిస్తూన్న తల్లి కళ్ళలోనూ చెయ్యేమనుకుని నవ్వు అవగలవా?
కన్నీళ్ళు తిరుగుతున్నాయి.

"నాకు పెళ్ళయిన తర్వాత...ఏ కారణంతోనో, అర్థంలేని అనుమానాలతోనో ఆ భర్త నన్ను అనుక్షణం హింసించటం జరిగితే, ఆ నరకంలో బ్రతకలేక, ఆ నికృష్టపు జీవితంతో రాజీపడలేక" అంటూన్న సుచిత్ర నోరు మూసేస్తూ—

"ఛీ, ఏమిటమ్మా ఆ పాడుమాటలు! అయినా నీకీవేళ ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు రావటానికి నేనే కారణం! ఇంకెప్పుడూ నీ పెళ్ళి మాట ఎత్తను! లే, కాస్త భోంచేసి పడుకో!" అందావిడ, కూతుర్ని కుర్చీలోనుంచి లేవదీస్తూ.

పెళ్ళి...పెళ్ళంటూ సుచిత్ర మనసు పాడుచేసినందుకు ఎంతో నొచ్చుకుందామె మనసు.

"అటువంటి పరిస్థితుల్లో ఏం చెయ్యాలమ్మా?" కుర్చీలోనుంచి కదలకుండానే అంది సుచిత్ర.

"ఆలాంటివన్నీ ఆడజన్మకు అనవాయితీలే నమ్మా!. ఎంతటి దుఃఖాన్నయినా భరించటం అలవాటు చేసుకోక తప్పదు. అదే ధర్మం!"

... ఆవేశం తుఫానుగా మారింది.

"... ! ఏది ధర్మం? ఇద్దరూ జీవితాంతం ... సుఖ దుఃఖాలనూ పంచుకుంటామని ... వాగ్దానాన్ని మర్చిపోయి, భార్యను రాచి ... పెట్టటం భర్త ధర్మమా? ఆ క్రూరుడి ... మౌనంగా భరిస్తూ తనలో తాను ... కుమిలిపోతూ క్షణానికో మృత్యువువాత పడటం భార్య ధర్మమా? ఇదేనా నీ ధర్మం బోధించేది? అదే ధర్మమైతే, ఐ హేటిట్ టు మై గట్స్!" సూర్యారావును తల్చుకుంటూ ఒణికిపోతూంది సుచిత్ర.

"ఈ ధర్మం ఈవేళ నీ ఒక్కదానికోసం పుట్టింది కాదే పిచ్చిదానా! ఆడదాని జీవితం భర్త చాటున గడిచిపోవాలన్నది ఆ భగవంతుడి ఆదేశం!. తరతరాలుగా పాటిస్తూన్న ఆచారమిది!" కూతురి ఆవేశాన్ని భగవంతుడి పేరుతో అణగద్రొక్కాలని ప్రయత్నిస్తూంది తల్లి.

"తరతరాలుగా జీర్ణించుకుపోయిన మూఢత్వపు పాత చింతకాయ పచ్చడది. భార్య తన కాళ్ళ మీద తాను నిలబడకుండా వుండే పరిస్థితుల్ని సృష్టించిన మగవాడి స్వార్థం. నిరంకుశత్వం పన్నిన కుట్ర ఇది. చనిపోయిన భర్తతో పాటు బతకాలన్న కోరికున్న భార్యనయినా బలవంతంగా చితిలోకి తోస్తూ—కాదంటే ఆమెను అందవిహీనంగా చేసి, ఉప్పూ కారం లేని తిండిని ఒక పూటే పెట్టి మాడ్చి చంపే రోజుల్ని గుర్తు చేసుకోకుండా కూడా పాపమేనమ్మా. జీవితం మీద మగవాడికి ఎంత అధికారం వుందో ఆడదానికీ అంతే అధికారముంది. భార్య భర్తకు బానిసా కాదు. అతని కోరికలు తీరుస్తూ కేవలం పిల్లల్ని పుట్టించే యంత్రమూ కాదు. ఆమెకూ కోరికలు పుట్టించే హృదయముంది. స్వేచ్ఛా వాయువుల్ని పీల్చే అధికారమూ వుంది.

కూతురి మాటలను వింటూన్న తల్లి బొమ్మలా మారింది.

"చెప్పమ్మా...నేను చెప్పింది తప్పని గుండె మీద చెయ్యేసుకుని నువ్వు అనగలవా?"

సమాధానం లేని ఆ తల్లి బలహీనత మౌనంగా మారింది.

'అదేనమ్మా నీ నుండి నేను ఆశించేది.

సుమిత్ర ఆ నరకం నుంచి శాశ్వతంగా బయట పడగల దింక.

పట్టరాని సంతోషంతో తల్లిని కౌగిలించుకుంటూ "ఆకలవుతూంది. అన్నం పెట్టమ్మా' అంటూనే వంటింట్లోకి తల్లిని నడిపించింది సుచిత్ర.

కూతురి ప్రవర్తన అర్థం కాక సతమతమవుతున్న తల్లిని మరింత ఆశ్చర్య పరుస్తూ, "ఇవాళ సాయంత్రం వూరి కెళ్ళి సుమిత్రను తీసుకొస్తానమ్మా—కొన్నాళ్ళ పాటు దానికి మార్పు అవసరం అంటూ కమ్మని నేతిని వాసన చూస్తూ హాయిగా నిట్టూర్చింది సుచిత్ర.

• • •

సుచిత్ర మరునాడు ఉదయం సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగి, ఒక ఆటో డ్రైవర్‌కు సుమిత్ర ఇంటి ఎడ్రస్ చూపించింది. 'సయ్యా బక్‌రా' అనుకుంటూ రెండు రూపాయల్లో ఎడ్రసుకు చేర్చాల్సింది అయిదున్నర మేరకు తిప్పి ఆ ఇంటి దగ్గర దింపాడా ఆటో అతను.

తలుపు తీసిన సూర్యారావు సుచిత్రను చూసి ఆశ్చర్యపోతూ, "రండి అంటూ దారికి అడ్డం తొలిగాడు.

మాసిన గెడ్డం. కళ లేని పీక్కుపోయిన కళ్ళు. బక్క చిక్కిన అస్థిపంజరంలా ఉన్న అతని అవతారం చూస్తూంటే, 'సంవత్సరం క్రితం తను చూసిన సూర్యారావేనా ఇతను? అన్న సందేహం కలిగింది సుచిత్రకు. అతను ఎదురవగానే ఎన్నెన్నో మాటలు అందామనుకున్న ఏవేవో చేయాలనుకున్న సుచిత్ర నిస్సహాయురాలై కూర్చుంది కుర్చీలో.

సుమిత్ర కనుపించక పోవడంతో ఇంకా అయోమయంగా ఉంది. ఆ కలవరపాటులో నోటి నుంచి మాట రావటంకూడా కష్టంగా వుంది సుచిత్రకు.

"మీ దగ్గరికే వచ్చిందనుకుంటూన్నాను. ఇంటి కొచ్చి నాలుగు రోజు లయింది. అతని మాటల్లోని నీరసం, దైన్యం ఆమెను పిచ్చిదాన్ని చేస్తున్నాయి.

అతను ఏదో దాస్తున్నాడనిపించింది.

"మీ మాటలను నేను నమ్మను. నిజం చెప్పండి సుమిత్ర ఎక్కడికి వెళ్ళింది?' జరగరానిదేదో జరిగిపోయినట్లు అనిపిస్తూంది ఆమెకు.

సూర్యారావు చాలా సేపు మౌనంగా ఆలోచిస్తూ వుండి పోయాడు.

"ఆరెల్లుగా ఆమె ప్రవర్తన గురుస్తూ...మూర్ఛపోసంతగా మారిపోయింది. పెళ్ళికి ముందే నా అంతస్తూ స్థితి గతుల గురించి చెప్పాను. అన్నీ తెలిసే నాతో పెళ్ళికి ఒప్పుకుంటే నా ప్రేమ ఫలించిందని సంతోషంతో ఉప్పొంగి పోయాను. కానీ ఇలాంటి ఉప్పెన ఆ సంతోషాన్ని ఆనవాలు లేకుండా చేస్తుందని కలలోకూడా ఊహించ లేదు. కార్లు, బంగళాల సౌఖ్యాన్నివ్వలేకపోయినా, భర్తగా నా సర్వస్వాన్నీ ఆమెకే అర్పించి సుఖ పెట్టాలని ప్రయత్నించాను." దుఃఖం పెల్లుబుకుతూండగా అతని గొంతు జీరపోయింది.

సుచిత్ర నిశ్చేష్టురాలై అతని వంక చూస్తూంది.

ఇతనికా సుమిత్ర అంతటి రాక్షసత్వాన్ని ఆపాదించ గలిగింది?

ఆ రాసిన ఉత్తరాలు. అల్లినకథలూ తననూ, తల్లినీ నమ్మ పెట్టటానికేనా?"

తనను హింసిస్తూన్న భర్తతో జీవించలేక ఎవరితోనో లేచిపోతే తామంతా సానుభూతితో ఆమె చర్యను హర్షిస్తా మనుకుంటూ ఆడిన నాటకమా ఇది?

నిజం బయట పడకుండా ఉంటుందనుకుని ఎంత ఘోరంగా మోసం చేసింది.

"నాతో జీవితం గడపడం దుర్భరంగా ఉంటూందనీ, తను ఆశించిన విలాస జీవితం దొరకక పోతూందనీ చెప్తుంటే. ఎలాగో లాగు ఆమె కోరికలు తీర్చటానికి శాయ శక్తులా ప్రయత్నించి వుండేవాణ్ణి. నా తప్పేదైనా ఉంటే సరిదిద్దు కుని ఉండేవాణ్ణి. కరుణాకరంకు కేవలం పేరులోనే 'కరుణ' వుండి వుండకుండా వుంటే ఫరవాలేదు. ఇద్దరూ మొన్ననే పెళ్ళి చేసుకున్నారని విన్నాను. ఎక్కడున్నా సుమిత్ర సుఖంగా వుండాలనే నేను కోరుకునేది."

మగవాడికీ కన్నీళ్ళుంటాయని అప్పుడే తెలుసు కుంటూంది సుచిత్ర.

'స్వార్థపరుడు. మోసగాడు. హృదయం లేని మనిషి అని ఎంత తప్పుగా వూహించుకుంటూ బతికిందిన్నాళ్ళూ. సుమిత్ర లాంటి ఆడవాళ్ళు రాక్షసుల కన్నా క్రూరులు'

మంచీ చెడుకు ఆడా మగా తేడా లేదన్న విషయం ఆలస్యంగా నైనా తెలుసుకుంది సుచిత్ర.

సూర్యారావు ఆమెకు ఎత్తైన శిఖరాల మీద నిలుచుని నవ్వుతూన్నట్లుగా కనిపిస్తున్నాడు.

అతను ఒప్పుకుంటే సుమిత్ర చేసిన అన్యాయానికి తను పరిహారం చెల్లించు కోటానికి సిద్ధంగా ఉంది సుచిత్ర. అతన్ని మళ్ళీ మనిషిని చేయాలని ఆరాట పడుతూంది ఆ హృదయం. *



పాలోయమ్మపాలు
చిత్రం—బాలిబాబు